**అస్థిరపు-(తేలియాడే) స్థూపాకారపు(డ్రమ్) స్థాపన కొరకు చేయవలసినవి, చేయకూడనివి**

| | చేయవలసినవి | | చేయకూడనివి |
|---|---|---|---|
| 1 | మీ దగ్గర గల జంతువుల సంఖ్యను బట్టి బయోగ్యాస్ స్థాపన పరిమాణం ఎంపిక చేసుకోవాలి. | 1 | తగినంత పేడలేనప్పుడు పెద్ద పరిమాణంలో బయోగ్యాస్ స్థాపన జరపకూడదు. |
| 2 | బయోగ్యాస్ ప్లాంట్‌ను పశువుల శాల బావి దగ్గర ఏర్పాటు చేయాలి. సాధారణ పరిస్థితులలో గోబర్‌ఒ గ్యాస్ ప్లాంట్ కి , వంటింటికి మధ్య దూరం 9.1 మీటర్లు ఉండవచ్చు. (30 అడుగులు)2 సియుఎమ్ విషయంలో (70చ\|\|అ\|\|)ప్లాంట్, 13.7మీ\|\|(45అడుగులు) 3సియుఎమ్ కొరకు (105చ\|\|అ\|\|)ప్లాంట్, 18.2మీ\|\|(6అడుగులు), 4సియుఎమ్ కొరకు(140చ\|\|అ\|\|)ప్లాంట్, 22.8 మీ (75 అడుగులు) 8 సియుఎమ్ కొరకు (28.0చ\|\| అ\|\| )ప్లాంట్ మరియు అన్నింటికి | 2 | గోంబర్ గ్యాస్ ప్లాంట్ ను సూచించిన దాని కన్నా ఎక్కువ దూరంలో ఉంచకూడదు. లేకపోతే అదనపు గొట్టపు మార్గాన్ని మీ ఖర్చుకు కలుపు కొని చేయాలి. |
| 3 | బహిరంగ ప్రదేశంలోనే గోబర్ గ్యాస్ ప్లాంట్‌ను తప్పనిసరిగా ఏర్పరచాలి. దీనికి సంవత్సరం పొడుగూత పగటిపూట సూర్యరశ్మి సమృద్ధిగా అందుతుంది. | 3 | చెట్టుకింద, ఇంటి లోపల లేదా ఇతర నీడగల ప్రదేశాలలో గోబర్ గ్యాస్ స్థాపన చేయకూడదు. |
| 4 | నిర్మాణం పూర్తయ్యేక, డైజిస్టర్ (పులియబెట్టు తొట్టె)ను 10-12రోజుల వరకు స్వస్థత (క్యూర్) పరచాలి. | 4 | నిర్మాణం పూర్తయిన వెంటనే డైజిస్టర్ ని ఉపయోగించకూడదు. సరియైన స్వస్థత (క్యూరింగ్) చేయక ముందే వాడితే పగుళ్ళు ఏర్పడవచ్చు. |
| 5 | డైజిస్టర్ యొక్క వెలుపలి వైపు మట్టితో గట్టిగా | 5 | డైజిస్టర్ యొక్క వెలుపలి గోడ మట్టితో |

| | | | |
|---|---|---|---|
| | కుదించి పెట్టాలి. | | వదులుగా కూర్చకూడదు. అలా చేస్తే ద్రవ మిశ్రణ ఒత్తిడి వలన డైజిస్టర్ దెబ్బ తినవచ్చు. |
| 6 | గోబర్ గ్యాస్ ప్లాంట్ కి పశువుల పేడ,నీరు సరిపాళ్ళలో కలిపివేయాలి: 4 భాగాల పేడకు 5 వంతుల నీటిని కలిపి సజాతీయ మిశ్రణం చేయాలి. | 6 | కావలసిన మోతాదు కన్నా గోబర్ ని కాని, నీటిని కాని కలపకూడదు. అలాచేస్తే గనుక సమర్ధమైన వాయువు ఉత్పత్తిలో ప్రభావం చూపుతుంది. |
| 7 | రెండు భాగాలుగా ఉన్న బయోగ్యాస్ ప్లాంట్‌లో రెండు వైపులా సమానంగా ఉండే టట్లు నింపి మధ్య గోడ భాగానికి సరి సమాన మార్గ నిర్దేశిక చట్ర నిర్మాణము ఉండేటట్లు చేయాలి. | 7 | ద్రవ మిశ్రణాన్ని రెండు వైపులా సమానాంగా నింపక పోతే మధ్యగోడ కుంగిపోతుంది. |
| 8 | మట్టిలేదా ఇసుక లేకుండా గో◌బర్ గ్యాస్ నీరు మిశ్రణం ఉండాలి. | 8 | మట్టి, ఇసుక రేణువులు డైజిస్టర్ లోని మిశ్రణంలో ఉంటే క్రింద ఉన్న లోపలి గొట్టంలో ఇవి అడ్డుకుంటాయి. |
| 9 | డైజిస్టర్ లో సజాతీయ గోబర్ నీరు మిశ్రణం పూర్తిగా నింపినప్పడు మార్గ నిర్దేశిక చట్రనిర్మాణమునకు గల మధ్య గొట్టానికి గ్యాస్ హెూల్డర్ (వాయు (సంగ్రహణ పాత్ర) ని ఉంచాలి.దాని ద్వారానికి గట్టి కవాటంతో మూయాలి. | 9 | వాయువు వచ్చే ద్వారం కవాటాన్ని వదులుగా ఉంచకూడదు. వినియోగించక ముందే బయోగ్యాస్ ఉత్పత్తి అయ్యే నిర్మాణం నుంచి బయటకు పోతుంది. |
| 10 | గ్యాస్ హెూల్డర్ ని ప్రతిరోజు ఒకసారిలేదా రెండు సార్లు అక్షం చుట్టూతా తిరుగుతూ ఉండేటట్లు చేస్తే తెట్టు వలె ఏర్పడ◌◌ె మురికి తీసివేయవచ్చు. | 10 | డైజిస్ట ర్ లో మురికి ఏర్పడకుండా చూడాలి. లేకపోతే వాయువు ఉత్పత్తి ఆగిపోతుంది. |
| 11 | పీపా(డ్రమ్ము)నిండుగా ఏర్పడినమొదటి | 11 | మొదట్లో వచ్చే వాయువును |

| | | | |
|---|---|---|---|
| | వాయువును ప్రేలుడు సంభవించకుండా వాతావరణంలోనికి విడుదల చేయాలి. బయోగ్యాస్ మరియు ఆమ్లజని కలిస్తే ప్రేలుడు సంభవిస్తుంది. | | వినియోగించకూడదు.ఆక్సీజన్ ఉన్న కారణంగా ప్రేలుడు కలగవచ్చు. |
| 12 | గ్యాస్ రావడం ప్రారంభించగానే గ్యాస్ హోల్డర్ లో పట్టి ,దీని నుండి వంట ఇంటికి గొట్టాల ద్వారా బిగించాలి.ఉత్పత్తైన వాయువుని క్రమంగా వినియోగించుకోవాలి. | 12 | నేరుగా గ్యాస్ ని వెలిగించకూడదు.అంటే వెలుపలికి వచ్చే వాయువుని పరీక్షించడానికి కూడ నేరుగా వెలిగించకూడదు. |
| 13 | వంట గదిలో ఆమోదింపబడిన బర్నర్ ( మండించే భాగాన్ని)ని మాత్రమే చక్కటి వంటకు వినియోగించుకోవాలి. | 13 | బహిరంగంగా బర్నర్ ని వెలిగించకూడదు. అలాచేస్తే బర్నర్ కి ఉండదగిన వేడిమిని పోగొట్టుకుంటుంది. |
| 14 | ఖచ్చితంగా విని యోగించేటప్పుడు అవసరాలకు క్రమబద్దీకరించే మీట (రెగ్యులేటర్ కాక్) ని తెరవాలి | 14 | బర్నర్ ని వాడనప్పుడు గ్యాస్ రెగ్యులేటర్ ని తెరచి ఉంచకూడదు. |
| 15 | నీలి మంట వచ్చే వరకు గాలి నియంత్రణచేయాలి.ఈ మంట అత్యధిక వేడిమిని ఇస్తుంది. | 15 | వాయువు మంట పసుపు రంగులో ఉన్నప్పుడు వాడకూడదు. మంట నీలి రంగులోకి వచ్చేటట్టు సరిచేయాలి. |
| 16 | 4-5 రోజుల వ్యవధిలో వాయువు సరఫరా అయ్యే గొట్టంలోకి ఘనీభవించబడిన నీరు వున్నట్లయితే తీసివేయాలి. | | పోగుపడిన నీరు వాయువు గొట్టంలోనికి చేరకూడదు. దీని వలన కావలసిన ఒత్తిడి సరిగా నిర్వహింపబడక వేగవంతమైన శబ్దంతోకూడుకుని ఉన్న మంట రావచ్చు. |
| 17 | నిర్ణీత కాలవ్యవధులలోలేదా తరచుగా గ్యాస్ హోల్డర్ లో బిరుసు(గుల్లబారిన)రాకుండా, దాని బయటివైపు మంచి నీటితో శుభ్రం చేయాలి. | 17 | గ్యాస్ హోల్డర్ ని మురికిగా ఉంచకూడదు. |
| 18 | ద్రవ మిశ్రణాన్ని సరైన గోతిలో నిల్వచేయడం వలన ద్రవము కారిపోకుండా ఉంటుంది. | 18 | ద్రవ మిశ్రణముండేగొయ్యి 0.9మీటర్( 3అడుగులు)కన్నా లోతుగా ఉండకూడదు. |

| | | | |
|---|---|---|---|
| 19 | వెలుపలి గొట్టాన్ని ఎప్పటికప్పుడుపరిశీలించి వేసవికాలంలో వచ్చే ఆటంకాన్ని తొలగించాలి. | 19 | ద్రవమిశ్రణం వెలుపలి గొట్టంలో ఎండిపోకుండ, కేకులాగ మారకుండా చూడాలి. |
| 20 | గ్యాస్ హెూల్డర్ (ఎమ్ ఎస్ షీట్ అయితే గనుక)కి మరల రంగువేయాలి.వెలుపలి వైపుప్రతి సంవత్సరము రంగువేసి తుప్పపట్టకుండా నివారించవచ్చు.దీని జీవిత కాలాన్ని పెంచవచ్చు. | 20 | గ్యాస్ హెూల్డర్ కి(ఎమ్ ఎస్ షీట్ తో తయారైనదైతే గనుక )తుప్ప పట్టకుండా చూడాలి.తుప్పపడితేగనుక రంధ్రాలు ఏర్పడి గ్యాస్(లీక్ అవుతుంది) కారుతుంది. |